క్లుప్తంగా

డెంగీ నివారణపై అవగాహన



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్, సాధికారికత విభాగాల ఆధ్వర్యంలో 'డెంగీ వ్యాధి నివారణ పద్ధతులు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి తుకారం పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగీ లక్షణాలు, నివారణ పద్ధతులను వివరించారు. ప్రిన్సిపల్ జ్యోతి, సిరికొండ మెడికల్ ఆఫీసర్ అరవింద్, అధ్యాపకులు శ్రీరామ్ ,ప్రభాకర్ రవిరాజ్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదవండి



నిజామాబాద్ రూరల్: సమయపాలన, ప్రణాళిక బద్ధమైన చదువు విద్యార్థులను విజయపథంలో నడిపిస్తాయని రూరల్ ఎంఈవో సేవ్లా అన్నారు. సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు సహా పలు అంశాలపై హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, పలు సూచనలు, సలహాలు చేశారు. విద్యార్థులు సందేహాలను వచ్చిన వెంటనే నివృతి చేసుకోవాలని, టీవీ, ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.హెచ్‌ఎం లలిత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాధాకృష్ణ , గోపాల్, జావిద్, విద్యాసాగర్, గంగాధర్, దేవేందర్, లలితా, శ్రీ లత, సుజాత, స్వరూప, అనిత, కష్ణంరాజు, సీఆర్పీ గంగాధర్ పాల్గొన్నారు.

నిత్యావసర ధరలను అదుపుచేయాలి

నిజామాబాద్ సిటీ: రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని కేంద్ర ప్రభుత్వం నియంత్రించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. కార్మికవర్గం వేతనాలు కనీస అవసరాలు తీరేవిధంగా నిర్ణయించటానికి ఐక్యపోరాటాలకు సిద్ధపడాలని కోరారు. పార్టీ నాయకులు నూర్జహాన్, గణేష్, కార్తీక్, సందీప్, బుచ్చన్న, గంగారం, నరేష్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నిర్మాత జంపాల వర్ధంతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లిలోగల జీసీఎస్ ప్రసాద్ గ్రంథాలయంలో మంగళవారం పీడీఎస్‌యూ ఏర్పాటుకు కారకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా జంపాల చిత్రపటానికి పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జంపాల ప్రసాద్ స్మారక ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ గొర్రెపాటి మాధవరావు మాట్లాడుతూ.. జంపాల ప్రసాద్ స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల సాధన కోసం ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. నాయకులు భాస్కర్, రమేష్, అన్వేష్, మురళి, శివకుమార్, జెల్ల మురళి, మల్లన్న, రాజు, సత్యనారాయణ, సాయిరెడ్డి, సత్య నారాయణ, సాయినాథ్, దాసు, అనంత, అరుణ పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణసభ నిర్వహించారు. అమరవీరులు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలాశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతి సందర్భంగా మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కర్క గణేష్, అనిల్ కుమార్, నాగేష్, మంగా, మమత, అర్చన, సోను, కోటేశ్వర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

మోర్తాడ్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలను సమకూర్చాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్, చెంగల్, బాబాపూర్, పల్లికొండలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. సహకార సంఘాలు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయాగౌడ్, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

60 డివిజన్లు.. 725 బ్లాక్‌లు..

- నగర మున్సిపల్ పరిధిలో నేటి నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే
- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- 73 మంది సూపర్‌వైజర్ల నియామకం



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈమేరకు నగర మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నగరంలోని 60 డివిజన్లలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నుంచి ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఎన్యుమరేటర్లు సర్వే చేయనున్నారు.

మున్సిపల్ పరిధిలో మొత్తం 725 బ్లాక్‌లుగా విభజించారు. నగర జనాభా దాదాపు 4లక్షలు ఉండగా.. 83వేల గృహాలను 725 మంది ఎన్యుమరేటర్లు సర్వే చేయనున్నారు. ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున మొత్తం 73 మంది సూపర్‌వైజర్లను నియమించారు. సర్వే ఈనెల 16 వరకు నిర్వహించనున్న ట్లు సమాచారం. అనంతరం సేకరించిన డాటాను ఈ నెలాఖరు వరకు కంప్యూటర్‌లలో నిక్షిప్తం చేయనున్నట్లు అడిషనల్ కమిషనర్ శంకర్ తెలిపారు.

వ్యాపారులకు రైతుబజార్‌లో స్టాల్స్ కేటాయించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో అధికారులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్లపై కూరగాయలు అమ్ముకునే వీధి వ్యాపారులకు రైతుబజార్‌లో స్టాల్స్ కేటాయించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో విచ్చలవిడిగా ఫుట్‌పాత్‌లను కబ్జాలు చేయడం వల్ల ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదని, తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్లపై కూరగాయలు, తోపుడుబండ్ల వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. డివిజన్లలో పలు చోట్ల చెత్తను తొలగించడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. చెత్త సేకరణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోబోమన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ, ట్రాఫిక్ సీఐ వీరయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెత్తను వెంటవెంటనే తొలగించాలి



నిజామాబాద్ సిటీ: నగరంలో చెత్తను వెంటవెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పారిశుధ్య సిబ్బందికి సూచించారు. పలు డివిజన్లలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నగరంలోని సర్కిల్4, సర్కిల్–5లో పర్యటించి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రెయినేజీలను శుభ్రం చేయాలని, దోమల నివారణకుచర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లుకు సూచించారు. పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై వేధింపులు ఆపాలి



నగర మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముష్క సుధాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని బల్దియా కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.

అనంతరం మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులను అధికారులు తరచూ వేధింపులకు పాల్పడుతున్నారని, కార్మికుల దగ్గర వసూళ్లకు పాల్పడుతూ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు వేతనాలను పెంచి అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు శివకుమార్, నాగరాజు, శంకరయ్య, కిరణ్, గంగాధర్, రజిని, వెంకటి లక్ష్మి, సుశీల మమత, పాల్గొన్నారు.

సంక్షిప్తం

రైతు సహకార కమిషన్ డైరెక్టర్‌కు సన్మానం



జక్రాన్‌పల్లి: హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర రైతు సహకార కమిషన్ డైరెక్టర్ రాములు నాయక్‌ను జిల్లా బంజారా భేరి అధ్యక్షుడు సంతోష్‌నాయక్ కలిశారు. ఈసందర్భంగా ఆయనను సత్కరించారు. రైతులకు అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు.

అమరవీరుల స్మారక సభను విజయవంతం చేయాలి



జక్రాన్‌పల్లి: భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరిస్తూ ఈ నెల 8న ఆర్మూర్‌లో నిర్వహించనున్న అమరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. మండలంలోని తొర్లికొండలో మంగళవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్, నాయకులు గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజన్న, చిట్టిబాబు, రమేష్, రాజవ్వ, నాగవ్వ, ముత్తమ్మ, చిన్నయ్య పాల్గొన్నారు.

బాపురెడ్డికి ఘన నివాళి



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో మంగళవారం తెలంగాణవాది, డాక్టర్ బాపురెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరై, మాట్లాడారు. బాపురెడ్డి లేనిలోటు పూడ్చలేనిదన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కిషన్‌రావు, పోశెట్టి తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఇందల్వాయి: అండర్–14,అండర్–17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ రాజ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులు సాయికిరణ్, శ్రీరామ్, భవ్యశ్రీ,, శ్రీనివాస్, వీరేష్‌లను ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



ఇందల్వాయి: గాంధారిలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ రమేష్ మంగళవారం తెలిపారు. విద్యార్థులు అంశుమన్ జూడోలో విజేతగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తులసిరామ్ బాక్సింగ్ విభాగంలో తృతీయ స్థానం, రెజ్లింగ్‌లో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. తైక్వాండో పోటీల్లో రామ్‌చరణ్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు.

డీఈవోకు వీడ్కోలు



నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ బదిలీ కావడంతో పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు మంగళవారం ఆయనను సన్మానించి, వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఆయన బదిలీపై వెళ్లనున్నారు. వెనిగళ్ళ సురేష్ తదితరులు ఉన్నారు.

మార్పు కోసమే ఎమ్మెల్సీగా పోటీచేస్తున్నా..



నిజామాబాద్‌నాగారం: సమాజంలో మార్పు కోసమే ప్రత్యక్షంగా పట్టుభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీచేస్తున్నానని మాజీ డీఎస్పీ మదానం గంగాధర్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. చాలమంది వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటూ కూర్చుంటే రాదన్నారు. 26ఏళ్లుగా పోలీసు అధికారిగా సేవలందించానని, రాజీనామా చేసి, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని, తనను గెలిపించాలని కోరారు.

టాయిలెట్స్ నిర్మించాలి

రుద్రూర్: జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ (ఎన్టీఆర్ చౌరస్తా) వద్ద మంచినీటి సౌకర్యంతో పాటు, మహిళలకు టాయిలెట్స్, మరుగుదొడ్లు నిర్మించి, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కోరారు. రుద్రూర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ధర్నాచౌక్ వద్ద టాయిలెట్స్ లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

చేప పిల్లల పంపిణీ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గంగపుత్ర సంఘం సభ్యులకు మంగళవారం ప్రభు త్వం మత్స్యశాఖ ద్వారా ఉచితంగా సరఫరా చేసిన చేప పిల్లలను అధికారులు పంపిణీ చేశా రు. 2.62 లక్షల చేప పిల్లలను అందజేయగా గంగపుత్రులు స్థానిక కాడి చెరువు, చింతల చెరువులో వదిలారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం



సుభాష్‌నగర్: విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించి, పరిష్కరిస్తామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. నగరంలోని ఆర్యనగర్ సబ్‌స్టేషన్ టౌన్–3 సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వేదికలో చైర్‌పర్సన్, మెంబర్లు 4 ఫిర్యాదులను స్వీకరించారు. ధ్వంసమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు టౌన్–3 ఏడీ వీరేశం తెలిపారు. సమస్యలను త్వరలోనే ఎస్టిమేషన్ వేసి పరిష్కరిస్తామని చైర్మన్ తెలిపారు. డీఈ శ్రీనివాస్, టౌన్ ఏడీఈ ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్, ఏఈలు బాబా శ్రీనివాస్, గంగాశేఖర్, శ్రీ విద్య, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..

మరుగుదొడ్లను బాగుచేయండి



వీక్లీమార్కెట్‌లో వృథాగా ఉన్న మరుగుదొడ్లు

నగరంలోని వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లను నిర్మించారు. అలాగే వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి, నీరు సౌకర్యం కల్పించారు. కానీ నిర్వహణ సక్రమంగ చేపట్టకపోవడంతో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారి, వృథాగా ఉన్నాయి. అధికారులు స్పందించి మరుగుదొడ్లను బాగుచేయించి వినియోగంలోకి తీసుకరావాలని నగరవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. కంఠేశ్వర్ బైపాస్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన మోపాల్, రూరల్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందజేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలందరికి సామాజిక న్యాయం చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ శేఖర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగదు రహిత వైద్యాన్ని అందించాలి



నగరంలో ధర్నా నిర్వహిస్తున్న పెన్షనర్లు

నిజామాబాద్ నాగారం: నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రులలో పెన్షనర్లకు, ఉద్యోగులకు అందించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం పాత కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు పెండింగ్‌లోని నాలుగు డీఏలను విడుదల చేయాలని, పేరివిజన్ కమిషన్‌ను 40 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు శిర్ప హనుమాండ్లు, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, నాయకులు ప్రసాద్‌రావు, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, బన్సీలాల్, రాధా కిషన్, వెంకటరావు, కృష్ణారావు ఉన్నారు.

సమాచారం..

రేపు ధర్పల్లిలో విద్యుత్‌సమస్యల పరిష్కార వేదిక

ధర్పల్లి: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో ఈనెల 7న (గురువారం) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు డిచ్‌పల్లి డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్పల్లి, డిచ్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి, ఇందల్వాయి, సిరికొండ, గడ్కోల్ సెక్షన్‌ల పరిధిలోని వినియోదారులు విద్యుత్ సమస్యలపై వేదికలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	75,017		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 భూల్ భూలయ్య-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 భూల్ భూలయ్య-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్య (హిందీ)-9.35 4.10 సింగం అగైన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్(తెలుగు)-9.45,1.00, 4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-9.25 క(తెలుగు)-12.35 7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 భూల్ భులయ్యా (హిందీ)-10.30
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)